

జాటోత్ అనిల్‌కు కండువ కప్పుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



దేవరుప్పుల : కోలుకొండలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఎర్రబెల్లిని కలిసిన దేవరుప్పుల యాదవ యువత

## గులాబీ గూటికి చేరిన అనిల్

రాయపర్తి, నవంబర్ 18 : మండలంలోని జేతురాం తండా గ్రామ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్ సొంతగూడు బీఆర్‌ఎస్‌లోకి చేరాడు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు అనిల్‌కు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే ఊకల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండపల్లి భిక్షపతి బీఆర్‌ఎస్‌లో చేరాడు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, గుడిపూడి గోపాల్‌రావు, పూస మధు, మచ్చ లక్ష్మీనారాయణ, ఎండీ నయీమ్, రామారావు, సర్పంచ్ నేతావత్ కిషన్, రవినాయక్, మచ్చ శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.



మంత్రి వాహనాన్ని చెక్ పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు

## మంత్రి కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

### పోలీసులకు సహకరించిన మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 18 : పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కాన్వాయ్‌ని తొర్రూరు చెక్ పోస్టు వద్ద శనివారం పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు మంత్రి ఎర్రబెల్లి సహకరించారు. మంత్రి వాహనంతోపా టు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. సహకరించిన మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీ

రాయపర్తి, నవంబర్ 18 : మండంలోని 40 గ్రామపంచాయతీల్లో బూత్ స్థాయి అధికారులు గ్రామాల్లో ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మైలారం గ్రామంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు శనివారం ఓటరు స్లిప్పులను బీఎల్‌వోలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధరావత్ సూర్యనాయక్, గిర్దావర్ కొయ్యాడ చంద్రమోహన్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



ఓటరుకు స్లిప్పు అందజేస్తున్న బీఎల్‌వోలు

# 'ఎర్రబెల్లి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు
- ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యకర్తలతో సమావేశం



తొర్రూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 18 : పాలకుర్తి నియోజకవర్గంతోపాటు తొర్రూరు మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భా గంగా శనివారం తొర్రూరు మున్సిపాలిటీలోని సోమ్లాతం డా, దస్రుతండాతోపాటు పలు వార్డుల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. తొ ర్రూరు ఒక నాడు ఏ విధంగా ఉండేదో ఇప్పుడు ఏ విధం గా అభివృద్ధి చెందిందో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం అందుబాటులో ఉండే దయాకర్‌రావు వంటి వ్యక్తి కావాలో ఎన్నికల కోస మే ప్రజలకు ముఖం చూపిస్తున్న ఎన్నారైలు కావాలో ఆ లోచించుకోవాలన్నారు. సాధారంగా ప్రవాస భారతీయు లు వారి పుట్టిన ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాలకు, విద్యా సంస్థలకు తోచిన రీతిలో విరాళాలు అందజేయడం, నిర్మాణాలు చేపట్టడం సర్వసాధారణమని చెప్పారు. ఒక ఊరిలో వారి పేర్లపై ప్రజలకు సేవ చేసి నియోజకవర్గమంతా సేవా కార్యక్రమాలు చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. దయాకర్‌రావు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు ఎంతో మంది జీవితాలను నిలబెట్టాయో ప్రజలంతా ఒక్కసారి ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి, ఆచరణ సాధ్యం కాని హామీలను చూసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, నేతలు డాక్టర్ పీ సోమేశ్వర్‌రావు, ఆర్ కిశోర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య, వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డితోపాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### కోలుకొండలో ఇంటింటా ప్రచారం

దేవరుప్పుల, నవంబర్ 18 : మండలంలోని కోలుకొండలో శనివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు మాచర్ల బాబు నేతృత్వంలో యూత్ నాయకులు గడపగడపకూ తిరుగుతూ కారుగుర్తుకు ఓటేసి మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొడిశాల ఎల్లమ్మ, గనుపాక ఏసయ్య, గనుపాక నరసయ్య, చుక్క చింటూ, మాచర్ల యాదయ్య, పల్నాటి సోమయ్య, మాచర్ల అబ్బయ్య, యాకన్న ఉన్నారు.

### యాదవ యువత మద్దతు..

దేవరుప్పుల గ్రామానికి చెందిన యాదవ యువత తామంతా ఎర్రబెల్లి వెంటే ఉన్నామంటూ శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రిని కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూత్ నాయకులతో పాటు బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ. గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు తోటకూరి రాంచందర్, మండల నాయకులు తోటకూరి కిష్టయ్య, కాసాని ఎర్రయ్య, నీలారపు వెంకన్న, నీలారపు వేణుయాదవ్, జక్కుల గంగరాజ్, తోటకూరి మహంకాళి, బోయిని కొండయ్య, వేల్పుల చంద్రప్రకాశ్ ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన అధికారులు

తొర్రూరు, నవంబర్ 18 : ఈ నెల 30న అ సెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అధికారులను ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవిశ్‌గుప్త శనివారం మండలంలోని పలు కేంద్రాలను పరిశీలించారు. తొర్రూరుతోపాటు పోలెపల్లి, వెలికట్ట, నాంచారిమడూర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులతో మాట్లాడారు. ఓటర్ల జాబితాను పరిశీలించి బీఎల్‌వోలకు ఓటరు స్లిప్పుల జారీపై పలు సూచనలు చేశారు. ఎంపీడీవో కుమార్, ఎస్సై జగదీశ్, ఆర్ఐ రాహుల్ పాల్గొన్నారు.



తొర్రూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న రవిశ్‌గుప్త

## 'విద్యా ప్రమాణాలు పెంచాలి'

తొర్రూరు, నవంబర్ 18 : ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు డిగ్రీ విద్యార్థులు తోడ్పాటు అందించాలని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రాములు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు తొలిమెట్టు ప్రోగ్రాంలో భాగంగా శనివారం కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పీ రోహిణి, డాక్టర్ ఆడెపు వెంకటరమణల నేతృత్వంలో తొలిమెట్టు కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రాథమిక తరగతుల విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచి వారి ఉజ్వల జీవితానికి బంగారు బాటలు వేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి, పరీక్షల విభాగం ఇన్‌చార్జి వై రమేశ్, డాక్టర్ అంజుమ్ అరా, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




విద్యార్థులకు అలాట్‌మెంట్ సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రిన్సిపాల్ రాములు

# పెద్దబాయితండాలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

### పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

కొడకండ్ల, నవంబర్ 18 : మండలంలోని పెద్దబాయి తండాలో కాంగ్రెస్ ఖాళీ అవుతుందని, అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్‌కే ప్రజలు పట్టం కడుతారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దబాయి తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు వాంకుడోత్ ప్రవీణ్, ఉపేందర్‌తోపాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. సిందె రామోజీ గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పేరం రాము, ఎన్నికల పరిశీలకుడు భానుకిరణ్, నాయకులు దీకొండ వెంకటేశ్వర్‌రావు, పుస్కూరి సంపత్‌రావు, వాంకుడోత్ రామ్‌కోటి, గుగులోత్ అశోక్, మహేందర్, ఉప్పలయ్య గునిగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన వైఎస్సార్‌టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి

దేవరుప్పుల : జనగామ జిల్లా వైఎస్సార్‌టీపీ ప్రధాన కార్యదర్శి, మన్‌పహాడ్ గ్రామానికి చెందిన చింతకింది శ్రీహరి ఆ పార్టీని వీడి మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. తొర్రూరు పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ నేతృత్వంలో చేరగా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ కొత్త జలేందర్ రెడ్డి, శీల తిరుమలేశ్ ఉన్నారు.



కొడకండ్ల : బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల : బీఆర్‌ఎస్‌లో చేరిన వైఎస్‌ఆర్‌టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి

## 'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

రాయపర్తి, నవంబర్ 18 : రక్షణ చట్టాలపై బాలలు అవగాహన కలిగి ఉండాలని సఖీ కేంద్రం లీగల్ కౌన్సిలర్ శోభారాణి తెలిపారు. మండలంలోని పెరికవేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సఖీ కేంద్రం ఆధ్వర్యంలో బాలబాలికలకు రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోక్సోచట్టం, చైల్డ్‌లేబర్ ఆక్ట్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. 100,1098,181,14567, 1930 హెల్ప్ లైన్ నంబర్‌లు ఉపయోగించాలని చెప్పారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం సోషల్ వర్కర్ సుధ, జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.